## సిద్ధిపేట నూతన పోలీస్ కమిషనర్ గా విజయ్ కుమార్, ఐపిఎస్

- **సిద్ధిపేట నూతన పోలీస్ కమిషనర్ గా విజయ్ కుమార్, ఐపిఎస్**

**సిద్ధిపేట పవర్:**

సిద్దిపేట్ నూతన పోలీస్ కమిషనర్ శ్రీ యస్. యం. విజయ్ కుమార్, ఐపిఎస్., ముందుగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి తదనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సిహెచ్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఎసిపి నరసింహులు, హుస్నాబాద్ ఏసీపి సదానందం, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, పోలీస్ అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది అధికారులు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ , కలసి మొక్కలను అందజేశారు. కమిషనర్ కార్యాలయంలో ఉన్న అన్ని విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అందరూ కలిసి టీం వర్క్ చేయాలి. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నరసింహులు, రవీందర్, సుమన్ కుమార్, శ్రీనివాస్, మరియు ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



## ఈయన నాయకుడే కాదు.. సమాజ సేవకుడు కూడా..

- **BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి**

**కొమురవెల్లి, అక్టోబర్ 6 (సిద్దిపేట పవర్)**

బొంగు రాజేందర్ రెడ్డి కొమురవెల్లి మండలంలోనే పరిచయం అక్కర్లేని పేరు, అనతి కాలంలోనే అందరి అభిమానాలు చూరగొన్నాడు..BRR ఫౌండేషన్ ద్వారా మండలంలోనే ఎన్నో సామాజిక సేవలు అందించారు..

**ఆపద వైపే అడుగేస్తూ ఉంటాడు**

మండల కేంద్రంలో ఉన్న గ్రామాల్లో ఎక్కడ ఎవరూ చనిపోయిన తన వంతుగా 5000 ల రూపాయలు అర్థిక సాయం అందిస్తూ,అదే విదంగా ఆ కుటుంబానికి నేనున్నా అనే భరోసా ఇస్తూ ఉంటాడు ఈ రాజేందర్ రెడ్డి.. ఇప్పటి వరకు సుమారుగా 60 కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు..ఆపద అని తెలిస్తే తన అడుగు అక్కడ ఉంటుంది, ఆ మనిషి వారికి ధైర్యంగా నిలబడతాడు..

**దేవుడు జన్మనిస్తే ఈయన పునర్జన్మనిచ్చాడు**

కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామంలో BRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి, కండ్లు కనపడని వారి అందరికీ పరీక్షలు చేయించి, సుమారుగా 70 మంది కి తన సొంత ఖర్చులతో శస్త్ర చికిత్సలు చేయించిన గొప్ప వ్యక్తి ఈ రాజేందర్ రెడ్డి..దేవుడు మాకు జన్మనిస్తే, కనుచూపుతో మాకు పునర్జన్మ ను ఇచ్చిన మహానుభావుడు ఈ రాజేంద్రుడు అని ముసలి వారు అందరూ భావోద్వేగానికి గురయ్యారు..

ఇవే కాకుండా ఇంకా ఎన్నో సామాజిక సేవలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు ప్యాడ్ లు అందించడం, మండలంలోని యువత కి ఆటల పోటీలు పెట్టి బహుమతులు అందించడం, చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో, మరెన్నో సేవలు అందించిన BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి స్థానం ప్రజల మనస్సులో సుస్థిరం..

**పేదింటి నవ వధువు అండగా ఉంటూ**

**కొమురవెల్లి మండలంలోని ఏ గ్రామంలో పేదింటి ఆడ పిల్లల పెళ్లికి పూస్తే మట్టెలు అందించారు..ఇక ముందు కూడా అనిస్తూనే ఉంటారు..ఇప్పటి వరకు సుమారుగా ఒక 30 పెళ్ళిళ్ళలో పూస్తే మట్టెలు అందించారు బొంగు రాజేందర్ రెడ్డి.. ఆ కుటుంబాలకు ఒక అన్నగా అండగా ఉంటూ పేద బిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సాయం అందిస్తున్నారు..**



## పిల్లలకు కాఫ్ సిరప్ ఇచ్చే ముందు జాగ్రత్త!

- **డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు వేసుకోవద్దు..**
- **గాంధీ పీడియాట్రిక్ హెచ్ఓడీ డా.వాసుదేవ్**

**సికింద్రాబాద్, అక్టోబర్ 06 ( సిద్దిపేట పవర్ ) :**




పిల్లలకు కాఫ్ సిరప్ ఇచ్చే ముందు పేరెంట్స్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, లేనిపక్షంలో పలు అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని గాంధీ ఆసుపత్రి పీడియాట్రిక్ హెచ్ఓడీ ప్రొఫెసర్ డా.కే.వాసుదేవ్ పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ లో కాఫ్ సిరప్ తాగి పలువురు చిన్నారులు మృత్యువాత పడిన విషయం విదితమే. ఈ నేపద్యంలో ఆయన వెలుగు తో మాట్లాడుతూ.. కాఫ్ సిరప్ వాస్తవ రూపంకోసం వేరే పదార్థాలు కలిపి లేబుల్‌పై మాత్రం వాటిని మెన్షన్ చేయరని అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో కాఫ్ సిరప్ తాగి పలువురు చిన్నారులు మరణించిన విషయం తెలిసిందే. పిల్లలకు వరసగా మూడు రోజులు దగ్గు వస్తే యాంటీబయెటిక్ సరిపోతుందన్నారు. ఒకవేళ తగ్గకపోతే వైద్యులు సూచించిన మేరకే దగ్గు మందు, సూచించిన మోతాదులోనే ఇవ్వాలన్నారు. పెయింట్ కంపెనీల్లో వాడే డైఇథనాల్ గ్లైకాల్ రీఫైండ్ చేసి కలుపుతారని, దాని మోతాదు మించితే ప్రాణాంతకం అవుతుందని అన్నారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా, తామే సొంతంగా మెడికల్ దుకాణాలకు వెళ్లి మందులు కొనుగోలు చేసి వేసుకోవడం మంచిది కాదన్నారు. చిన్నారుల్లో తలెత్తే ఆరోగ్య సమస్యలకు తప్పనిసరిగా వైద్యుల సలహాలు అవసరమన్నారు.

## గాంధీ ఏఆర్‌టీ సెంటర్ సేవలు బేష్

- **360 డిగ్రీ రివ్యూ చేసిన న్యూఢిల్లీ నాకో ఉన్నతాధికారులు**

**సికింద్రాబాద్, అక్టోబర్ 06 ( సిద్దిపేట పవర్ ) :**

గాంధీఆస్పత్రిలోని యాంటిరిట్రోవల్ థెరఫీ (ఏఆర్‌టీ) సెంటర్ అందిస్తున్న సేవలు బాగున్నాయని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (నాకో) ఉన్నతాధికారులు అభినందించారు. నాకో డిప్యూటీ డైరక్టర్ జనరల్ డాక్టర్ తంజిమ్‌డికిడ్, న్యూఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ రాజీవ్ తివారీల నేతృత్వంలో ప్రత్యేక బృందం సోమవారం గాంధీ ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌ను సందర్శించారు. ఏఆర్‌టీ సెంటర్‌లో రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, టెస్టింగ్, ఎడ్యుకేషన్, కౌన్సిలింగ్, సీఓఈ, ఐసీటీసీ, ఓఎస్‌టీ, డీఎస్ఆర్‌సీ, ఎస్‌టీడీ క్లినిక్, పీపీటీసీ తదితర అంశాలపై 360 డిగ్రీల రివ్యూ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఐవీ సంబంధిత వ్యాధులు, తీసుకోవాల్సిన ముందుజాగ్రత్తలు, గాంధీ ఏఆర్‌టీ సెంటర్‌లో అందిస్తున్న వైద్యసేవలను గాంధీఅధికారులు వారికి వివరించారు. అనంతరం గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ఎన్.వాణి, సీఓఈ డిప్యూటీ ప్రోగ్రామ్ డైరక్టర్ డాక్టర్ దీపక్, గాంధీ జనరల్ మెడిసిన్ హెచ్ఓడీ ప్రొఫెసర్ సునీల్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధిక అవిశెట్టి తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించి గాంధీ ఏఆర్‌టీ సెంటర్‌లో నిరుపేద రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీజీసేక్స్) ప్రతినిధులు సరస్వతి, సంజీవ్, శ్రీకాంత్, ఆర్ఎంఓ-1 శేషాద్రి, జనరల్ మేనేజర్ సంతోష్ వెంకటరమణ, అసిస్టెంట్ జనరల్ మెనేజర్ శివరామ్‌రెడ్డి, దిశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రేక్వెస్ట్ బస్టాప్ కొరకు కాలనీవాసుల నిరసన

**చేర్యాల, అక్టోబర్ 6 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీ,మొండి చింత కాలనీ వద్ద ప్రజల సౌకర్యం కోసం రేక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని రోడ్డు మీద కాలనీ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరగగా సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు (చేర్యాల మండల కార్యదర్శి) బండ కింది అరుణ్ మాట్లాడుతూ, కాలనీలో దాదాపు 80 ఇండ్లు ఉన్నాయని, స్వాతంత్రం వచ్చినా కానీ ఇప్పటివరకు కాలనీ అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని,ఈ కాలనీలో వృద్ధులు,వికలాంగులు,పిల్లలు అధిక సంఖ్యలో ఉన్నారని ఇక్కడ పిల్లలకు స్కూల్ విషయాలు గానీ,వృద్ధులు వికలాంగులు రోడ్డు ప్రయాణాలలో గాని కాలనీ ఎదురుగా నిలబడితే బస్సులు ఎవరు ఆపక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నాడు.కాలనీలు ఊరికి చివరన ఉండటం,కొత్త బస్టాండ్ కు కాలనీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల మొండి చింత వద్ద బస్సులు ఆపక ఊర్లోకి నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని ఆయన అన్నారు,అందుకు తక్షణమే శ్రీరామ్ నగర్ కాలనీ,మొండిచింత కాలనీ వద్ద రేక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు,.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మలపల్లి అనిల్,బోయినీ మల్లేశం, దండబోయిన భాస్కర్, మెర్గోజు రాంప్రసాద్,కాలనీ ప్రజలు చందర్ చింతల బిక్షపతి,పొన్నం పరమేశ్వర్,దీకొండ లచ్చవ్వ,వెంకటలక్ష్మి,మోటం మల్లయ్య,చెదిరి లచ్చవ్వ,భారతి,పొన్నబోయిన లక్ష్మి,పద్మ,తేలు కిట్టవ్వ,అనురాధ,చింతల మమత,N రేఖ, వృద్ధులు,వికలాంగులు తదితరులు పాల్గొన్నారు



## క్రమశిక్షణతో విద్యను అభ్యసించి గాంధీకి మంచి పేరు తేవాలి

- **గాంధీ మెడికల్ కాలేజీ 2025 బ్యాచ్ కు ఓరియెంటేషన్ ప్రొగ్రాం**

**సికింద్రాబాద్, అక్టోబర్ 06 ( సిద్దిపేట పవర్ ):**

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించిన స్టూడెంట్లు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి కళాశాలకు మంచి పేరు తేవాలని ప్రిన్సిపల్ డా.ఇందిర, సూపరింటెండెంట్ డా.వాణి కోరారు. సోమవారం 2025 బ్యాచ్ నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో ప్రతివారం సైకియాట్రి డిపార్ట్మెంట్ వారిచే పిల్లల్లో మానసిక ధైర్యం పెంపొందించేందుకు క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాలలో ర్యాగింగ్ నిరోధానికి కమిటీ వేసి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. విద్యార్థులకు మొదటి సంవత్సరం 80 శాతం హాజరు తప్పనిసరి ఉండాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి తమ పిల్లల హాజరు శాతం తగ్గకుండా చూడాలన్నారు. ఎంతో కష్టపడి సీటు సాధించిన స్టూడెంట్స్ కళాశాలను రాష్ట్రస్థాయిలో ముందు ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్స్ రవిశేఖర్ రావు, రాజారాం హెచ్ వో డి లు రమాదేవి, కోటేశ్వరమ్మ, సుభోద్, సుధారాణి, ప్రజ్ఞ, అనుపమ సుధాకర్ ఎం పి హెచ్ ఓ వేణుగోపాల్ గౌడ్ ఫరూక్ పాల్గొన్నారు.



## మిరుదొడ్డి (2)ఎంపిటిసి బరిలో పిట్ల స్వామి.

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి అక్టోబర్ 6**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఎంపీటీసీ2 బీసీ అభ్యర్థి గా పోటీలో ఉంటున్నట్లు పిట్ల స్వామి తెలిపారు. గతంలో గ్రామానికి ఉపసర్పంచిగా ఐదు సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని మిరుదొడ్డి గ్రామ ప్రజల సమస్యల పైన అవగాహన ఉంది. ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ వల్ల బీసీలకు రిజర్వేషన్ వల్ల తాను ఇంకోసారి ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వస్తున్నాను. పార్టీ బీఫామ్ ఇస్తే పార్టీ నుంచి అయినా సరే ఇండిపెండెంట్ అభ్యర్థిగా ప్రజల మధ్యకు తెలిపారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఎంపిటిసి



రెండవ అభ్యర్థిగా తనకు సహకరించాలని పిట్ల స్వామి తెలిపారు.

## గ్రూప్–1 విజేత ఐశ్వర్య ముదిరాజ్ కు ఘన సన్మానం

**సికింద్రాబాద్, అక్టోబర్ 06 ( సిద్దిపేట పవర్ ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలలో విజయం సాధించి డీఎస్పీగా ఎంపికైన ఐశ్వర్య ముదిరాజ్‌ను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి మాజీ గవర్నర్ దత్తాత్రేయ స్వయంగా హాజరై ఐశ్వర్య ముదిరాజ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్, జాతీయ కార్యవర్గ సభ్యులు దొడ్ల సదానంద, టి. సురేందర్ మోహన్, సామ పృథ్వీరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ విజయంతో ముదిరాజ్ సమాజానికి గౌరవం తీసుకొచ్చిన ఐశ్వర్య ముదిరాజ్‌ను అందరూ ప్రశంసించారు.



## దౌల్తాబాద్ మండలానికి చెందిన యువకునికి ఆర్థిక సాయం చేసిన పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట పవర్ సిద్దిపేట అక్టోబర్ 6**

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని ముత్తంపేటకు చెందిన జోడు మనోహర్ తండ్రి పేరు జోడు రాకేష్, నివాసం ముత్యంపేట, మండలం దౌల్తాబాద్, అతనికి కుడి చేతి లేని విషయం తెలుసుకొని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ సంబంధిత డాక్టర్లతో మాట్లాడి ఖర్చులు భరించి ఆర్టిఫిషియల్ చేతిని అమర్చే విధంగా ఆర్థిక సహాయం చేశారు. ఈరోజు పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్చాలు అందజేసిన అబ్బాయి. తన కొడుకుకు ఆర్టిఫిషియల్ చేతికి అయ్యే ఖర్చులు కృతజ్ఞతలు భరించిన పోలీస్ కమిషనర్ ని, అందుకు సహకరించిన రూరల్ సీఐ శ్రీను, కు కృతజ్ఞతలు తెలిపిన రాకేష్ కుటుంబ సభ్యులు.



## గాంధీలో నూతన ఆర్థోపెడిక్, బర్న్స్
# ఆపరేషన్ థియేటర్ల ప్రారంభం

**సికింద్రాబాద్, అక్టోబర్ 06 (సిద్ధిపేట పవర్ ) :**

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో నూతనంగా పునరుద్ధరించబడిన ఆర్థోపెడిక్, బర్న్స్,ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్ థియేటర్, వార్డ్ లను సోమవారం డోనర్స్ తో కలసి సూపరింటెండెంట్ డా.వాణి ప్రారంభించారు. దాదాపు రూ35 లక్షల నిధులతో ఆర్థోపెడిక్, బర్న్స్ ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్ థియేటర్స్ తో పాటు వార్డులను రెనోవేషన్ చేసిన డోనర్స్ అర్పన్ రోగి సహాయత ట్రస్ట్ నిర్వాహకులు ఖీవ్రాజ్ సురానా, ఎస్వీఎం గ్రూప్,ఎస్వీఎస్ రిఫ్కాంప్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వాహకులను సూపరింటెండెంట్ డా.వాణి, ప్రిన్సిపాల్ ఇందిర అభినందించి, సన్మానించారు. దీనివలన గాంధీ ఆసుపత్రికి వచ్చే వేలాది మంది పేషంట్లకు మరింత మెరుగైన వైద్యం అందుతుందన్నారు. డోనర్స్ గతంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ పునరుద్ధరణతో పాటు కవాడిగూడ, బన్సీలాల్ పేట శ్మశానాల పునరుద్ధరణ కూడ నిర్వహిస్తున్నారు. అర్పన్ రోగి సహాయత ట్రస్ట్ సంస్థ ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమం, అత్యవసర సేవలలో పలు ప్రాజెక్ట్ లను అమలు చేస్తూ, వేలాది మంది రోగులకు అందుబాటులో వైద్యం అందిస్తుందని డోనర్స్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.రవిశేఖర్ రావు,ఆర్ఎంవో-1 డా.శేషాద్రి,డా.సుబోద్,డా.కళ్యాణ్,డా.రజని,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నీరు పేద కుటుంబలకు అండ

- **ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

జగదేవపూర్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుడు సుధాకర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభ కార్యక్రమనికి ముఖ్యతిధులుగా సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి హాజరై ఇందిరమ్మ ఇండ్లను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన గజ్వేల్ తాలూకానే కాదు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజురు చేయిస్తామని పేర్కొన్నారు. జగదేవపూర్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో 23 ఇండ్లు మంజూరైన్నాయని వాటిని పూర్తి చేయిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పార్టీలకు అతీతంగా బి ఆర్ యస్ బీజేపీ అని తేడా లేకుండా ప్రతి బడుగు బలహీన వర్గాలకు నీరు పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కి గజ్వేల్ నియోజకవర్గం అంటే ప్రేమ ఉందని మరిన్ని ఇండ్లు మంజురు చేయించి ప్రతి నీరు పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వమని ఉంటుందని కొనియాడారు. తాము మాజీ సీఎం కెసిఆర్ తో ఎట్లా నైతే కొట్లాడుతూన్నామో సీఎం రేవంత్ రెడ్డి కి తెలుసానీ గజ్వేల్ నియోజకవర్గానికి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు బత్తుల మల్లేశం కొంపల్లి కర్ణాకర్ చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి మహేష్ యాదవ్ ఆయుమా బేగం ఆయుమ్ సయ్యద్ మునీర్ చిలుకూరి మహేందర్ రెడ్డి పెద్దబాయ్ శ్రీనివాస్ రెడ్డి గుబ్బ శ్రీనివాస్ అమర రాము ఎండీ పాషా ఎండీ అజీజ్ మిట్టపల్లి వెంకటేష్ రెడ్డి బాబీ కిష్టయ్య దొమ ఐల్లయ్య కుకునూరి కృష్ణ నాగరాజు లింగారెడ్డి పల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు :సంతోష్ రెడ్డి బీమరి కిష్టయ్య కొత్తపల్లి కిష్టయ్య పడిందం రాజిరెడ్డి చిక్కుడు నర్సిములు బత్తిని నర్సింలు పంచాయతీ సెక్రటరీ ఐల్లయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రాజు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## నర్మెట్ట జిల్లా పరిషత్ ఉన్నత
# పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

**నంగునూరు, అక్టోబర్ 6(సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం నర్మెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 25 వ సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్నాతకోత్సవం (గ్రాడ్యుయేషన్ డే) ని నిర్వహించడం జరిగింది ఈ వేడుకకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి మరియు వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీంద్ర మరియు పాఠశాల ఏ ఏ పీ సి చైర్మన్ శ్రీమతి జ్యోతి పాఠశాల పూర్వ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ వెంకన్న పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన పాఠశాలలో 34వ. స్నాతకోత్సవం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఈ పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ పాఠశాలలో ప్రార్థన వేదిక మరియు డయాస్ షెడ్డును మరియు పాఠశాల గేటు, కిచెన్ షెడ్ పునర్ వ్యవస్థీకరణ వంటి పనులను చేస్తూ విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయుల సహకారంతో కృషి చేస్తున్నానని తెలియజేశారు వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర మాట్లాడుతూ విద్య వల్లనే మనిషికి గుర్తింపు వస్తుందని తల్లిదండ్రులను సమాజంలో గుర్తింపు వస్తుందని విద్య మనిషికి విలక్షణమైన మార్గాన్ని చూపిస్తుందని అటువంటి విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ నాణ్యతతో కూడిన విద్యాబోధనను అందించే ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవలను ఈ సమాజం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఇది రెండవ కాన్వకేషన్ అని గత సంవత్సరం ఆగస్టు నెలలో కూడా ఈ పాఠశాలలో గ్రాడ్యూ వేషన్ డే ను ఘనంగా నిర్వహించుకున్నామని దీనిని స్ఫూర్తి గా తీసుకొని మన జిల్లాలో కూడా రెండు మూడు పాఠశాలల ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందనీ దేశి రెడ్డి ఏ కార్యక్రమాలు నిర్వహించిన అది జిల్లా అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు నర్మెట్ట పాఠశాల నంగునూరు మండలంలో రెండవ అత్యధిక ఎన్రోల్మెంట్ ఉన్నటువంటి పాఠశాల అని ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని వచ్చే విద్యా సంవత్సరంలో మన జిల్లాను రాష్ట్రంలో పదవ తరగతి ఉత్తీర్ణతలో మొదటి స్థానంలో నిలపాలని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మరియు వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దేశి రెడ్డి చేతుల మీదుగా స్నాతక పట్టాలను అందించడం జరిగింది




## భారత్ నగర్‌లో శ్రీ మహా జ్వాలా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్
# అద్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి నిమజ్జనోత్సవం





**సిద్ధిపేట టౌన్, అక్టోబర్ 6:**

శ్రీ మహా జ్వాలా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా భారత్ నగర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాల భాగంగా నిమజ్జన కార్యక్రమం శుక్రవారం నాడు భక్తిశ్రద్ధలతో జరిగింది. బోనాల ఊరేగింపు, సంగీత బృందాల ప్రదర్శన, యువత ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నిమజ్జన ఘనంగా నిర్వహించారు. పదేళ్లుగా యూత్ అసోసియేషన్ చేస్తున్న సేవలను నిర్వాహకులు ఈ సందర్భంగా గుర్తుచేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు.







**శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ 19వ వార్డు, 37 వార్డులో జరుగుతున్న శ్రీ దుర్గామాత నిమర్జన ఊరిగేంపు కార్యక్రమం లో పాల్గొన్న మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**










## దుర్గామాత దేవాలయం ఆవరణలో జమ్మి మొక్కను నాటిన
# గజ్వేల్ ఏఎంసీ వైస్ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

దసరా నవరాత్రి సందర్భంగా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలోని దుర్గామాత దేవస్థాన ఆవరణంలో హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో జమ్మి మొక్కను నాటిన గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి గ్రామ ప్రజలు బి ఆర్ యస్ పార్టీ నాయకులు రాచమల్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని దుర్గామాత గుడిలో జమ్మి చెట్టు కార్యక్రమం లో భాగంగా జమ్మి మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. జమ్మి చెట్టు మన హిందూ సంప్రదాయం లో అత్యంత పవిత్రమైన చెట్టు అని అంతరించిపోతున్న చెట్లను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.అదేవిధంగా ప్రతి కుటుంబంలో సిరి సంపదలు కలగాలని సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఇంతటి గొప్ప కార్యక్రమం ప్రారంభించిన మాజీ రాజ్య సభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ నాయకులు, గ్రామ ప్రజలు, పండితులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధి పేట జిల్లా మండల కేంద్రంలో కార్యకర్తల
# సమావేశంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి అక్టోబర్ 6**

సిద్ధిపేట జిల్లా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మర్యాద కలిసిన గంగాపురం మహేష్. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తల సమావేశం లో గంగాపురం మహేష్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త తమ కుటుంబ సభ్యులు వలె పోటీ చేసే అభ్యర్థులకు కాంగ్రెస్



పార్టీ కార్యకర్తలు నాయకులు గెలిపించుకోవాలని. ఆయన తెలిపారు. రాబోయే 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఆయన కార్యకర్తల సమావేశంలో తెలిపారు.